క్లుప్తంగా

మాజీ ప్రజా ప్రతినిధులకు సన్మానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణ, తాడూరి శిరీష పరమేష్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్తూరి జంగయ్య, ఉష్కాగుల వెంకటేష్, శ్రీశైలం, పొట్ట ప్రవీణ్, చింతల తిరుమల్ రెడ్డి, జటంగి రాజు, రవి, సత్యవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాక చిరంజీవి, ఆకాశ్ రెడ్డి, రాకేష్‌రెడ్డి, సుల్తాన్, నాగరాజు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. మండలంలోని బాహుపేట, ధర్మారెడ్డిగూడెం గ్రామాల్లో ఆదివారం ఈ నెల 20న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పంజాల మురళి, శ్రీశైలం, పాకాల నరేష్, వెంకటేష్, బీరయ్య, స్వామి, కొమురయ్య, లక్ష్మయ్య, శ్రీను, ఐలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా మచ్చ రాజు, ఉపాధ్యక్షులుగా మేడబోయిన మల్లేష్,కొత్త సాయి, ప్రధాన కార్యదర్శిగా ఆవెశెట్టి నవీన్, కోశాధికారిగా శ్రీపతి నర్సింహ, ఆవుశెట్టి మల్లేష్, కార్యదర్శిగా పోలమేని వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ సమావేశంలో నాయకులు దశరథ, శ్రీశైలం, జహంగీర్, కమాలకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి

మోత్కూరు : స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.

ఆలయ వార్షికోత్సవం

బీబీనగర్: మండలంలోని నెమురగొముల గ్రామంలో గల శ్రీ కంచెల మైసమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, మోహన్‌రెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

భువనగిరి : భువనగిరి పట్టణం నుంచి శ్రీశైలం పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములకు సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహా చారి ఆధ్వర్యంలో శివస్వాములకు స్థానిక పచ్చలకట్ట సోమేశ్వరాలయం ప్రాంగణం వద్ద మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ రాజు, ప్రధాన అర్చకులు నాగరాజు, సతీష్, సంతోష్, కిశోర్, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు శివభక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో మాజీ సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శివభక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గురుస్వామి సుర్వి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో శివభక్తులు జ్యోతిర్ముడి ధరించి రామేశ్వర యాత్రకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో శివభక్తులు మల్లయ్య, బొడిగె మల్లేశం, యాదగిరి, సుర్వి మల్లేశం, పాలెం వెంకటేశ్, రాజమల్లేశ్, శివ, రాజు, దుర్గ, బాలు, సతీష్, భాస్కర్, సాయి, భీమా, హేమంత్, శివ, శేఖర్, చింటూ, సతీష్, శ్రీను, వినయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. తీరని ఇబ్బందులు



మల్లాపురం వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు

- పూర్తికాని యాదగిరిగుట్ట – తుర్కపల్లి రోడ్డు విస్తరణ పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

యాదగిరిగుట్ట రూరల్: ఒకటి కాదు రెండు కాదు.. ఏళ్ల తరబడి రోడ్డు విస్తరణ పనులు సాగుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా గత ప్రభుత్వం యాదగిరిగుట్ట – తుర్కపల్లి వరకు సుమారు 19కిలో మీటర్ల ఉన్న రోడ్డును నాలుగు లేన్లుగా నిర్మించేందుకు రూ.75 కోట్లు మంజూరు చేసింది. దీంతో 2020లో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. కాగా పలు గ్రామాల మధ్య అక్కడక్కడ కొంతదూరం ఓవైపు బీటీ రోడ్డువేసి, మరోవైపు మట్టి రోడ్డు వేశారు. మరి కొంతదూరంలో ఓ వైపు కంకర వేసి వదిలేశారు. బీటీ రోడ్డు వేయలేదు. అయితే పలు కారణాలతో రోడ్డు నిర్మాణ పనులు రెండేళ్లుగా నిలిచిపోవడంతో అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై ప్రయాణించలేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక వరుస మట్టి రోడ్డు ఉండడంతో కంకర పోసి వదిలేసిన రోడ్డుపై వాహనాలు వెళ్తున్నప్పుడు దుమ్మూ ధూళి లేస్తుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



తుర్కపల్లి – యాదగిరిగుట్టకు వెళ్లే రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించలేక నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి వేళల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కాం అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాం.

– మోటె శేఖర్, మల్లాపురం

పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి



సభ్యత్వం అందజేస్తున్నరాములమ్మ

మోత్కూరు : గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొండగడప గ్రామంలో వ్యవసాయ స్థితిగతులపై ఇంటింటికీ తిరిగి ఆ సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రూ.12 వేలు ఇస్తానన్న ప్రభుత్వం జాబ్‌కార్డు నెపంతో తప్పించుకుంటుందని విమర్శించారు. వ్యవసాయ మహిళలకు కనీస కూలి రోజుకు రూ.800 ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాములమ్మ, చాతరాశి నర్సయ్య, లెంకల యాదగిరి, సి.హెచ్.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

18న వామపక్ష పార్టీల నిరసన

భువనగిరి టౌన్ : కేంద్ర బడ్జెట్‌లో విభజన హామీలను విస్మరించడాన్ని నిరసిస్తూ ఈనెల 18న భువనగిరిలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని, ఎంతో ప్రాధాన్యం కలిగిన ఎయిమ్స్, మూసీ పునరుజ్జీవ అంశం ఊసే లేకపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై మోదీ సర్కార్ వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. బడ్జెట్‌తో సంపన్నులకే ప్రయోజనం అని, సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్నారు. నిరసన కార్యక్రమానికి వామపక్ష నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట : మండలకేంద్రంలోని విజ్ఞానవర్ధిని హైస్కూల్‌కు చెందిన 2009–10 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు జీవీ సురేష్ ఉపాధ్యాయులు బి.సత్యనారాయణశాస్త్రి, ముబషీర్, స్వామి, రామచంద్రారెడ్డి, కృష్ణ విద్యార్థులు వైద్యం సాయి, ఎర్ర రాజు, శానకొండ మల్లికార్జున్, కైరంకొండ సాయి, ఆవుల శ్రీధర్, పూర్ణచందర్, రాజు, మహేష్, ప్రకాష్, బెల్లి మృత్యుంజయ్, అజయ్, ప్రవీన్, సతీష్, సోని, రేవతి, గీత, హేమలత పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఎం. సత్తయ్య

భువనగిరి: ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్డ్ భవనంలో జరిగిన జిల్లా డీటీఎఫ్ 4వ వార్షిక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం డీటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఎప్పటికప్పుడు సంఘం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుంకోజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లక్ష్మీ నర్సింహ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పబ్బతి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు హన్మంతు, శ్రీనివాస్, వెంకన్న, శ్రీశైలం, సత్తయ్య, సయ్యద్ అలీ, హరినాద్‌రెడ్డి, జనార్ధన్, ప్రభాకర్, నాగరాజు, లింగయ్య, జ్యోతిరాజు, రమేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భువనగిరిటౌన్ : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని సింగన్నగూడెంలో నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బొంతల నర్సింగ్, నిలిగొండ కిషోర్, దొనకొండ నరసింహ, పసుపులేటి సంతోష్, కారుపాటి రాజు, యాకూబ్, శ్రీను, రసాల సాయి విట్టల్ , శ్రీకాంత్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా వేణుయాదవ్



వేణుయాదవ్‌ను సన్మానిస్తున్న క్రికెట్ క్లబ్ సభ్యులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ క్రికెట్ క్లబ్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన వేణుయాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామన్నారు. క్రికెట్ క్రీడాకారులకు నిరంతరం అందుబాటులో ఉండి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో బొబ్బిళ్ల మురళి, నర్సింహ ఎండీ. బాబాషరీఫ్, ముటుకుల్లోజు రాఘవచారి, జొర్రీగల జ్ఞానేశ్వర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పాల సిద్దులుకు నివాళి

రాజాపేట : మండంలోని నెమిల గ్రామానికి చెందిన పాల సిద్దులు తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. ఆదివారం పాల సిద్దులు మృతదేహాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజు గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు ఇంజ నరేష్, బత్తిని సుధాకర్ గౌడ్, కల్లెం పాండు గౌడ్ పాల్గొన్నారు. వీఓఏల సంఘం ఆధ్వర్యంలో సిద్దులు కుటుంబానికి రూ. 30వేలు నగదును అందజేశారు. బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి పరామర్శించారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతాం

రామన్నపేట : ఉపాధ్యాయుల సమస్యలపై తమ పార్టీ పోరాడుతుందని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగులయ్య అన్నారు. తపస్ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వనం అంజయ్య, దావనూరి వెంకటేష్, బట్టె రమేష్, మల్లికార్జునాచారి, ముగ్గ నర్సింహ, అతంశాల అనిల్‌కుమార్‌రెడ్డి, బెల్లి లింగస్వామి, అజయ్, ప్రవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

పీఏసీఎస్ సభ్యులకు సన్మానం



పీఏసీఎస్ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల పీఏసీఎస్ పాలక వర్గం చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి,వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, డైరెక్టర్‌లను ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పాల్గొన్నారు.

గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మార్చాలి



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న కొల్లూరి రాజయ్య

ఆలేరురూరల్ : గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు కూలీ సంఘం జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి మండలానికి సాగు, తాగు నీరందించాలన్నారు. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతన్నలకు రైతు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, తెడ్డు ఆంజనేయులు, కొమురయ్య, చౌడబోయిన కనకయ్య, టి.అరుణ, స్వామి, పరుశరాములు, రవి, వెంకటేష్, ఐలయ్య, రాములు, నిర్మల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం : ఎమ్మెల్యే



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్టాండర్డ్ సిటోరియా కరాటే క్లబ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆల్ స్టల్స్ కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరం యువతులు తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్టిఫికేట్స్ అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్, కరాటే మాస్టర్ బాలరాజు, వెంకట్, రాజు, ముత్యాలు, జాన్సన్, పవన్, గీత, యాదగిరి, అంజనేయులు, జంగయ్య, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని లింగరాజుపెల్లికి చెందిన గొలనుకొండ పుల్లయ్యకు మంజూరైన రూ.2. 50లక్షల ఎల్‌ఓసీని ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బోడిగ నర్సింహ, గొలనుకొండ ప్రభాకర్, గొలనుకొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలి



మాట్లాడుతున్న ముక్కెర్ల యాదయ్య

భువనగిరి : వరంగల్– ఖమ్మం– నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయడంతో పాటు ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలోటీఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి దోడ్డిస్వామి,టీపీటీఎఫ్ నాయకులు సత్యనారాయణరెడ్డి, యూటీఎఫ్ నాయకులు నర్సిరెడ్డి, వెంకన్న, వనిత, విజయలక్ష్మి,సంజీవరెడ్డి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శ్యాంశెట్టి కృష్ణమూర్తిని ఆదివారం ఎగమాటి రాంరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి.సమీర్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి యాదయ్య, కస్తూరి వీరస్వామి, కేమిడి సైదులు, కారుపోతుల వెంకన్న, నరేందర్‌రెడ్డి, గాదెగాని శ్రీను, ఆలకుంట్ల నర్సింహ, శేఖర్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో పోలీస్ క్వార్టర్స్



శిథిలదశలో ఉన్న పోలీస్ క్వార్టర్లు



అధ్వానంగా ఉన్న క్వార్టర్స్ వెనుకభాగం

రామన్నపేట : రామన్నపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో 30ఏళ్ల క్రితం నిర్మించిన పోలీస్ క్వార్టర్లు శిథిలదశకు చేరుకున్నాయి. పోలీసు సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్స్ పైకప్పు, గోడలు పూర్తిగా దెబ్బతిని నివాసయోగ్యంగా లేకపోవడంతో వీటిని వినియోగించడం లేదు. పోలీస్ క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండి ఏళ్లు గడుస్తున్నా పోలీసుశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో సిబ్బంది అద్దె ఇళ్లల్లో నివాసం ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పనిచేసే చోట పోలీసులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన పోలీసు యంత్రాంగం సరైన వసతులను కల్పించకడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం, పోలీసుశాఖ అధికారులు స్పందించి మౌలిక వసతులతో కూడిన నివాస గృహాలను ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

అరుణోదయ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



స్వామి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూ ర్ గ్రామంలోని అరుణోదయ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండమడుగు స్వామి, ఉపాధ్యక్షుడిగా కొండమడుగు శ్రీకాంత్, ప్రధానకార్యదర్శిగా కొండమడుగు బాలకృష్ణ, సహాయకార్యదర్శిగా కొండమడుగు నర్సింహ, కోశాధికారిగా కె. రమేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా ప్రవీణ్, క్రీడల కార్యదర్శిగా పోతగల్ల కిషన్, కార్యవర్గ సభ్యులుగా పోతగల్ల మహేశ్, నవీన్, శేఖర్, లింగస్వామి, శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

రమణేశ్వరంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న రమణానంద మహర్షి

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్ట భైరవులు, అష్టమాతృకలు, దుష్టప్రయోగ నివారణ శివలింగాలకు 36రకాల విశేష ద్రవ్యాలతో సిద్ధగురు రమణానంద మహర్షి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం యంత్ర ప్రతిష్ఠ చేసి 15 పంచలోహ విగ్రహాలకు విశేష ఆదివాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కళ్లెం సాయిలుకు పరామర్శ



సాయిలును పరామర్శిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మండల కేంద్రంలోని బీసీకాలనీ చెందిన బుర్రకథ కళాకారుడు కళ్లెం సాయిలును ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. సాయిలు కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన బండ అంజిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఉప్పలమ్మ పండుగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట మాజీ మున్సిపల్‌చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి నాయకులు పున్న జగన్‌మోహన్, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, రామిని రమేష్, ఎండీ జమీరొద్దిన్, జిల్ల వెంకటేశం, బత్తుల నవీన్‌కుమార్, పిట్ట వెంకట్ రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి, చలమల్ల లింగారెడ్డి, పల్లపు రాములు, రేఖ వెంకన్న, మల్లేశం పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

వలిగొండ : మండలంలోని అరూర్ లో నూతనంగా నిర్మించిన శివాలయం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, బండారు నరసింహారెడ్డి, తుమ్మల శ్రీనివాస్, చిలకమర్రి కనకాచారి, బండి రవికుమార్, ఆవుల స్వామి, మోదాల వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన మజహార్

భువనగిరిటౌన్ : తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనార్టీ అడ్వైజర్ మహ్మద్ షబ్బీర్ అలీని ఆదివారం డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహార్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎండీ బషీర్, ఎండీ ఇసాక్, ఎండీ దిలావర్, ఎజాజ్, సాయి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.